ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం 25 జూన్, 2024 | పేజీలు : 6


## డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లకు మరమ్మతులు చేపట్టాలి



వివరాలు మెయిన్‌లో

## పాసుబుక్కులు ఇవ్వాలని వినతి



**ప్రజాపక్షం /(మిర్యాలగూడ)దామరచర్ల :** గత 40 సంవత్సరాల నుండి ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీలు గ్రామాలలోని అసైన్డ్ భూములు సాగు చేసుకుని జీవనం గడుపుతున్న వారికి వెంటనే పాసుబుక్కులు విడుదల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్ ప్రభుత్వని డిమాండ్ చేశారు. సోమవారం దామరచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కి వినతి పంత్ర అందజేశా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల భూముల విషయంలో మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తున్న నేపథ్యంలో కబ్జాలో ఉన్న ప్రతి రైతుకు తమ హక్కుగా పాస్బుక్కులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ధీరవత్ శాంతి,పోలేపల్లి ఉదయ్ కుమార్,జమ్ముల కోటయ్య, వెంకన్న, రాములు, శివ, పేరుపొంగు లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# ప్రజల సౌకర్యార్థమే ప్రజావాణి

### శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/వేములపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా తీసుకున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని మండల అధికారుల సమక్షంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రజావాణి గతంలో వారంలో ఒకరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాత్రమే నిర్వహించే వారిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం అక్కడివరకు వెళ్ళడం ప్రజలకు ఇబ్బంది అవుతుందనే ఉద్దేశ్యంతో మండల కార్యాలయంలోనే ప్రతీ సోమవారం మండల స్థాయి ఉన్నత అధికారుల సమక్షంలో ఈ ప్రజావాణి నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. అలాగే అధికారులు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వచ్చిన ప్రతి దరఖాస్తును వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత జడ్పిటిసి ఇరుగు మంగమ్మ ,తాసిల్దార్ శ్రీనివాస్ శర్మ ,ఎంపీడీవో శారదా దేవి. ఎంపీటీసీ చైతన్య రెడ్డి, ఆయా శాఖల మండల ఉన్నత అధికారులు పంచాయతీ కార్యదర్శులు వ్యవసాయ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కారం

### ప్రత్యేక అధికారి రామారావు నాయక్




**ప్రజాపక్షం/ శాలిగౌరారం :** మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి రామారావు నాయక్ ప్రారంభించారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలల్లో భాగంగా ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలో చాలావరకు భూ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని,వాటిని పరిష్కరించడం కోసం, గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రజావాణి ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి 44 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులను 15 రోజులలో అధికారులు పరిష్కరిస్తారని,వాటిలో ఎక్కువగా ధరణి సమస్యలతో పాటు గృహ జ్యోతి, సబ్సిడీ గ్యాస్ వంటి సమస్యలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే ముఖ్యంగా గ్రామాలు అభివృద్ధి జరగలన్నారు.వీటికి గ్రామాలలో పనిచేసే గ్రామ పంచాయతీ కార్యదర్శులె ముఖ్య పాత్ర ఊహించవలసి ఉంటుందని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని మండల అధికారుల దృష్టికి పంచాయతీ కార్యదర్శులు తీసుకురావాలని గుర్తు చేశారు. ప్రజావాణిపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి సమస్యలు పరిష్కరించే విధంగా మండల అధికారులు చర్యలు తీసుకుంటారని,ప్రజావాణి కార్యక్రమం ప్రతీ సోమవారం ఉంటుందని, ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేక అధికారి రామారావు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అన్వర్ హుస్సేన్ , ఎంపీడీవో రేఖల లక్ష్మయ్య , మండల వైద్యాధికారి సూర్య శిల్ప , పశు వైద్యాధికారి డాక్టర్ శరణ్య , ఎంపీవో పద్మ , ఏపిఎం జానకి , విద్యుత్ ఏఈ శ్రీధర్ తో పాటు వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు... పెంచని అంగన్వాడీల వేతనాలు




వివరాలు మెయిన్‌లో

* జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటియుసి ధర్నా

## రూ.7కోట్లతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు

### మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి



వివరాలు మెయిన్‌లో

ప్రజాపక్షం వార్తకు స్పందన

## ఆగిన మట్టి తవ్వకాలు




లోపలిపేజీలో

మైన్స్, రెవెన్యూ అధికారులపై కలెక్టర్ సీరియస్ అయిన్నట్లు సమాచారం..!
విచారణ చేపట్టిన అధికారులు..
సంబంధించిన వారిపై కేసు నమోదు చేస్తాం: మైనింగ్ ఏడి రాఘవ రెడ్డి

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/యాదాద్రి :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన ఫిర్యా దులకు అధిక ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్ర మంలో ఆయన ప్రజల నుండి 96 ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించారు. ఇం దులో రెవిన్యూ శాఖ 73, ఉపాధి కల్పన 3, ఏద్యాశాఖ 4, పంచాయితీ శాఖ 2, పౌర సరఫరాలు 2, గురుకుల పాఠశాల 2, అటవీ శాఖ 1, గ్రామీ ణాభి వృద్ధి శాఖ 1, ల్యాండ్ రికార్డు 1, ఎంపిడిఓ 1, వైద్య శాఖ 1, మత్స్యశాఖ 1, విద్యుత్ శాఖ 1, మున్సిపాలిటీ 1, ఎస్.సి. సంక్షేమం 1, మహిళా శిశు సంక్షేమం 1 ఉన్నాయి. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్షా లోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, కలెక్టరేట్ ఎ.ఓ. జగన్మోహన్ ప్రసాద్, కలెక్టరేటు సూపరింటెండెంట్ పార్థసారథి, జిల్లా అధికారులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల బొల్లేపల్లి గ్రామానికి చెందిన డీలర్ దీకొండ కృష్ణవేణి భర్త కృష్ణ మరణించారు. వారి కుటుంబానికి అండగా నిలవాలని జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా రేషన్ డీలర్ల సహకారంతో వారి కుటుంబానికి అండగా మేమున్నామని తోటి డీలర్లు ఆదుకోవాలని జిల్లా అధ్యక్షులు ఎలుగల రాజయ్యచే రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడ వెంకటేశం, జిల్లా కోశాధికారి ఉమా దర్శన్ రెడ్డి సమక్షంలో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్, మండల కార్యవర్గ కోశాధికారి నందనం రమేష్, డీలర్లు ఉడుత రమేష్, పిట్టల అశోక్, బొల్లేపల్లి శంకర్, నాగారం డీలర్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నరసింహా ఆశయ సాధనకు కృషి



**ప్రజాపక్షం/సంస్థాన్‌నారాయణపురం:** మండలంలోని దాబాద్ గ్రా మంలో అమరజీవి మాజీ సర్పంచ్ ముత్యాల నరసింహ ప్రథమ వర్ధంతిని ఆయన స్మారక స్తూపం వద్ద పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ మాట్లాడుతూ నరసింహ ఆశయ సాధనకు కృషి చేయాలని, ఆయన గ్రామపంచాయతీ సర్పంచ్‌గా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు తోకల రామ్ రెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, మండల కార్యవర్గ సభ్యులు కలకొండ సంజీవ, సింగల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, భీమనపల్లి గాలయ్య, పల్లె మల్లారెడ్డి, గడ్డం యాదయ్య, జనగామ ఎట్టయ్య, నరసింహ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పట్టాలు పొందిన నిరుపేదలు కొత్త ఇల్లు నిర్మించాలి




**ప్రజాపక్షం/భువనగిరి:** బొమ్మాయిపల్లిలో పట్టాలు పొందిన నిరుపేదలు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భూ ఆక్రమణ చేసి కొత్త ఇల్లు నిర్మించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏషాల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. భువనగిరి పురపాలక సంఘ పరిధిలోని 11వ వార్డు బొమ్మాయిపల్లిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆందోళనల ఫలితంగా మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేశారు. కానీ భూమిని ప్లాట్లు చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయలేదు. ఈ విషయంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి విజ్ఞాపన పత్రాలు అందజేశారు. ఈ భూమిని లేఅవుట్ చేసి లబ్ధిదారులకు కేటాయింపు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. లబ్ధిదారులంతా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భూ ఆక్రమణ చేసి గుడిసెలు వేసి నివాసాలు ఏర్పాటు చేసుకున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం ప్లాట్లు పొందిన లబ్ధిదారులకు లేఅవుట్ చేసి స్థలం కేటాయించి కొత్త ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ భూ ఆక్రమణ కార్యక్రమంలో 11వ వార్డు సిపిఐ శాఖ కార్యదర్శి చింతల పెంటయ్య, నాయకులు షర్ఫుద్దీన్, లబ్ధిదారులు దొడ్డి బాలయ్య, కురం పోషాలు చింతల కృష్ణ, కవాడి ఎల్లమ్మ పార్వతి, శారద కవాడి శేఖర్, రాగుల రేణుక, దాసరి సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కుర్తి మదర్ డైరీ చైర్మన్‌గా చిరబోయిన రాజయ్య



**ప్రజాపక్షం/మోటకొండూర్:** మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి మదర్ డైరీ చైర్మన్‌గా సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నేత చిరబోయిన రాజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజయ్య చైర్మన్‌గాఎన్నికవ్వడం వరుసగా ఇది నాలుగవసారి చైర్మన్‌గా తనబాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ,నిత్యం రైతులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటూ మిల్క్ సెంటర్ అభివృద్ధికి కృషి చేశారు. రాజయ్య అఖిలభారత రైతుకూలిసంఘం (ఏఐకెఎంఎస్) జిల్లా అధ్యక్షులుగా గిట్టుబాటు ధరల కోసం, విత్తనాలు ఎరువుల ఉచిత పంపిణీ కోసం, పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం లాంటి ఎన్నో పోరాటాలు తన నాయకత్వంలో జరిపారు.పాలసెంటర్‌లో క్రమంగా జనరల్ బాడీలు జరుపుతూ, రైతుల మధ్య సమన్వయాన్ని కల్పిస్తూ, బోనస్‌లు క్రమంగా ఇప్పించడం, పాల బిల్లులు ఆలస్యమైనా సందర్భంలో తన సొంత డబ్బులను రైతులకు పంచేవారు. పాలనాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా స్వచ్ఛమైన పాలను గ్రామస్తులకూ, డెయిరీ లకు పంపేవారు. రాజయ్యను మంగళవారం జరిగిన జనరల్ బాడీలో డైరెక్టర్లంతా కలిసి ఏకగ్రీవంగా తమ చైర్మన్‌గా ఎన్నుకున్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం



**ప్రజాపక్షం/భువనగిరి:** ఆపదలో ఉన్న వారి కోసం రక్తదానం చేయడం ప్రాణదానం చేయడం లాంటిదేనని భువనగిరి ఏసిపి ఈ.రవి కిరణ్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నరసింహారెడ్డి అన్నారు. సోమవారం భువనగిరిలోని వివేరా హోటల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ, రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్, వివేరా హోటల్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా రవి కిరణ్ రెడ్డి, లక్ష్మీ నరసింహారెడ్డి మాట్లాడుతూ నేటి యువత రక్తదానం చేయడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చునని చెప్పారు. కొత్త రక్తం ఉత్పత్తి కావడం వల్ల మనిషి మరింత ఆరోగ్యంగా ఉండే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా వివేరా హోటల్స్ వ్యవస్థాపకుడు, రెడ్ క్రాస్ డివిజన్ అధ్యక్షుడు సద్ది వెంకటరెడ్డి సారధ్యంలో ఈ రెండు హోటల్ల సిబ్బంది 62 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా ఉపాధ్యక్షుడు దిడ్డి బాలాజీ, సద్ది రాఘవేందర్ రెడ్డి, కావ్యరెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి, రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్ష, కార్యదర్శులు పక్కీరు కొండల్ రెడ్డి , హనీఫ్, రెడ్ క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్లు, శేక్ హమీద్ పాశ, రాంబాయి, ప్రభాకర్ రెడ్డి, జంపాల అంజయ్య, రాజిరెడ్డి, చంద్ర శేఖర్, రోటరీ క్లబ్ సభ్యులు జ్ఞాన ప్రకాష్ రెడ్డి, యంపల్లె బుచ్చిరెడ్డి, ఎల్లంకి పురుషోత్తం రెడ్డి, ఎస్పీ ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యాయం చేయాలి




**ప్రజాపక్షం/కోదాడ :** నీట్ పరీక్షా ఫలితాల లీకేజీపై ప్రధాని మోదీ స్ప ందించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవా రం పట్టణంలోని రంగాథియేటర్ చౌరస్తాలో పిడిఎస్‌యూ పివైఎల్ వి ద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయా విద్యార్థి సంఘాల ప్రధాన కార్యర్శులు ఎం.చందర్‌రావు, డి.రవిలు మాట్లాడుతూ నీట్ పరీక్ష ఫలితాల లీకేజీతో 24 లక్షల మంది విద్యార్థులకు అన్యాయం జరిగిందన్నారు. లీకేజికి కారకులైన వారిపై బిజెపి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ప్రధాని మోదీ లీకేజీపై స్పందించకుండా విదేశాల్లో తిరుగుతూ తన పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే నీట్ పరీక్షను రద్దుచేసి తిరిగి నిర్వహించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు.కార్యక్రమంలో వేణు, హరీష్,హుజాఫ్‌అలీ, నవీన్, రాకేష్, వివేక్, పవన్, అభిలాష్, సాయి, సోహన్, సోమేష్, పాల్గొన్నారు.

## ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/భువనగిరి:** భువనగిరి మండలంలోని హనుమాపురం గ్రామ ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 28లో పేదలకు ఇల్లా పట్టాలు ఇవ్వాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌ని లబ్ధిదారులతో కలిసి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ దాదాపు 5 మాసాల నుండి లబ్ధిదారులు ప్రయత్నం చేసినప్పటికీని ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. వెంటనే గుడిసెలు వేసుకున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసిన వారిలో సిపిఐ నాయకులు ఎల్లంకి మహేష్ హన్మాపురం గ్రామ గుడిసెల సంఘం నాయకులు నాగపురి యాదగిరి, రామగోని ప్రవీణ్ కుమార్, కోర సామేలు, కిల్ల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇండ్లను కేటాయించాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** పట్టణ పరిధిలోని రామస్వామిగుట్ట వద్ద నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్న సింగిల్‌బెడ్‌రూం ఇండ్లను అర్హులైన ప్రైవేట్ టీచర్లకు కేటాయించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టె నాగరాజుయాదవ్ ఆధ్వర్యంలో సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు అందచేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ప్రైవేట్ టీచర్లలో అర్హులైనవారందరికి లబ్ధి చేకూరేలా ఇండ్లను కేటాయించాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మన్నెం నాగరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్,ప్రచార కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసచారి,ప్రైవేట్ టీచర్లు పాల్గొన్నారు.

## శ్రీ గోదా పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** పట్టణంలో వేం చేసియున్న శ్రీ గోదా పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి 13వ వార్షిక బ్రహ్మోత్స వాలు సోమవారం ప్రారంభమయ్యాయి. నేటి నుండి 27వ వరకు బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలను నిర్వహించ నున్నట్లు తెలిపారు. 26 బుధవారం శ్రీ గోదా పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పులిచింతల నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిబెల్లంకొండ వెంకటనారాయణగౌడ్, కోశాధికారి తాటికొండ రంగారెడ్డి, ముస్కుల నర్సిరెడ్డి, కోటసూర్యప్రకాష్‌రావు, స్వామి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి




**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** నీట్, నెట్ పరీక్షల కుంభకోణంపై సుప్రీం కోర్టు చే విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని పిడిఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాతా విద్యను కాషాయకరణ, ప్రైవేటీకరణ, కేంద్రీకరించి అంగట్లో సరుకుగా మార్చారని ఆరోపించారు. ఎన్‌టిఏ అసమర్థతతో నేడు దేశంలోని 24లక్షల మంది నీట్ విద్యార్థులు, 11 లక్షల నెట్ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసి విద్యార్థుల కోరిక మేరకు పరీక్షలను వెంటనే నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్ నవీన్, ఉదయ్, హరీష్, వెంకటేష్, బన్ని, లోకేష్ ఉన్నారు.

## స్పెషల్ గ్రాంట్ నిధుల పనులపై సమీక్షా సమావేశం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరిలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం, స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్, స్పెషల్ గ్రాంట్ నిధుల నుండి చేపట్టిన పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పరిషత్తు ముఖ్య కార్య నిర్వాహణాధికారి ఎన్.శోభ రాణి, ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి డి.విష్ణు వర్ధన్ రెడ్డి, జడ్పిటిసిలు, ఈఈలు పాల్గొన్నారు.

## మేడికుంటపల్లి మదర్ డెయిరీ చైర్మన్‌గా పన్నాల విఠల్ రెడ్డి



**ప్రజాపక్షం/మోటకొొండూర్:** మోటకొండూరు మండలంలోని మేడికుంటపల్లి మదర్ డెయిరీ చైర్మన్‌గా పన్నాల విఠల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బాస్కరుని రఘునాథరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొత్తపేట చిన్న చంద్రయ్య,పెద్ద చంద్రయ్య, జక్కరాంరెడ్డి, పన్నాల ప్రభాకర్ రెడ్డి, పన్నాల శంకర్ రెడ్డి, నాగిరెడ్డి, పులుగం పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

# ఇద్దరు వ్యక్తుల అదృశ్యం కేసులో వ్యక్తి మృతదేహం లభ్యం





*** పరారీలో మరో వ్యక్తి**

**ప్రజాపక్షం/నందికొండ:** నందికొండ మున్సిపాలిటీ పరిధి లోని స్థానిక హిల్ కాలనీ లో శనివారం అర్ధ రాత్రి ఇద్దరు వ్యక్తులు అదృశ్యమైన ఘటనలో ఒక వ్యక్తి హత్యకు గురై మృతిచెందిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే హిల్ కాలనీలో నూతనంగా ప్రారంభించినఒక పాఠశాలలో భవన నిర్మాణానికి సంబంధించి పని చేస్తున్న ఇద్దరు వ్యక్తులు శనివారం రాత్రి అదృశ్యమైన ఘటన తెలిసిందే. అయితే స్థానికుడైన రహమాన్ ఎలక్ట్రిషియన్‌గా నూతన భవన నిర్మాణంలో పనిచేస్తుండగా అదే భవనం సముదాయ మైదాన భూ మిలో సోమవారం మృతదేహంగా కనిపించడం స్థానికులను కలచివేసింది.దీనితో పోలీసులు రెవిన్యూ అధికారులతో పంచానామా నిర్వహించి భూమిలో పాతిన మృతదేహన్ని బయటకు తీశారు. రెహమాన్ మృతికి గల కారణం రాజమండ్రి నుంచి వచ్చిన ఒక గుర్తు తెలియని వ్యక్తి అక్కడ రెహమాన్ తో కలసి పనిచేస్తు ఉండగా వారిద్దరి మధ్య రాత్రి సమయంలో వాధోపవాదనలు జరిగి ఉండవచ్చనని దానితో అతను రహమాన్ ను హత్య చేసి మృతదేహాన్ని అక్కడేభూమిలో పాతిపెట్టి పారిపోయిఉంటాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనితో పోలీసులు దీనిని హ త్య కేసుగా నమోదు చేసి ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తుంది.హత్యకు గురై మరణించిన వ్యక్తి తరపు కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగి నిరసన వ్యక్తం చేయడంతో భవన యజమాని వారికి పది లక్షల నష్టపరిహారంగా చెల్లించడంతో వారు ధర్నాను విరమించారు. అయి తే హత్యచేసిన గుర్తు తెలియని వ్యక్తి ఎటు వెళ్లాడనేది మిస్టరీగా మారింది.పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా కమలా నెహ్రు ఆసుపత్రికి తరలించారు.

## ముఖ్యమంత్రి , ఎమ్మెల్యే కుంభం చిత్రపటాలకు క్షీరాభిషేకాలు







**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం అరూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, ఇచ్చిన హామీ ప్రకారం గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏక కాలంలో రైతులకు రుణమాఫీ, ఇప్పుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు లక్షలు ఏకకాలంలో మాఫీ ప్రకటించడం హర్షించదగ్గ విషయమని ఇది రైతు ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు చిట్టెడి జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండారు మహిపాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, గీతా కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్, మాజీ సర్పంచి దానయ్య, మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, ముదిరాజ సంఘం మండల అధ్యక్షులు బండి రవికుమార్, మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల సత్యనారాయణ, ఆవుల అంజయ్య, జిలకల మల్లేష్, పిట్టల సుధాకర్, మధు, మీసాల మత్స్యగిరి, మర్రి నాగరాజు, సాయి, సుఖ రామచంద్రం, బై కాని మల్లేశం, కేదారి నిఖిల్, వెంకటేష్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మం డలం తుర్కపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగేందర్ రెడ్డి, ఎక్స్ ఏఎంసీ ఎలిమినేటి సత్యనారాయణ, గుండు జగన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాసంపల్లి చిట్టయ్య, శ్రీరాములు, బట్టు రాజు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆత్మకూర్(యం):** వరంగల్ రైతు డిక్లరేషన్ సమావేశంలో రైతులకు ఏక కాలంలో పంట రుణ మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సిఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రుల సమావేశంలో రైతు రుణ మాఫీ ఏక కాలంలో వచ్చే ఆగస్టు 15 లోపు మాఫీ చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** మండలంలోని తాజ్‌పూర్ గ్రామా నికి చెందిన ఫాతిమా బి గత మూడు రోజుల క్రితం గుండెపోటుతో మరణించారు. సోమవారం బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ తన వంతు సాయంగా రూ.5000 ఆర్థిక సహా యంను మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడకుడ, నేరేడుచర్లలో గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో గుడిసేలు వేసు కోని నివసిస్తున్న పేదలకు ప్రభుత్వం శాశ్వత పట్టాలు ఇవ్వాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పట్టాలతో పాటు ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షల ఆర్థికసాయం అందజేయాలన్నారు. కుడకుడలోని 126 సర్వే నెంబర్, నేరేడుచర్ల మున్సిపాలిటిలోని 243, 244 ప్రభుత్వ భూమిలో గిడిసేలు వేసుకుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సార్లు తొలగించిందని గుర్తు చేశారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్ కుమార్, వాస పుల్లయ్య, హుస్సేన్, కరుణాకర్, రేణుక, సయ్యద్, పావని, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** మండల పరిధిలోని సోలిపేట గ్రామానికి చెందిన ఈదుల లింగయ్య, ఈదుల యాదమ్మలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి తన తండ్రి గుంటకండ్ల చంద్రారెడ్డితో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పెన్‌పహాడ్ ఎంపిపి నెమ్మాది భిక్షం, మండల పార్టీ అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ కమిటీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, ఈదుల యాదగిరి, పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** రైతులకు ప్రభుత్వం సబ్సిడిపై ఎరువులవు, విత్తనాలు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన సిపిఎం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతునందున రైతులకు ఖాతాలో రైతుబంధం డబ్బులు జమ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మేతరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపెల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మీ పాల్గొన్నారు.

# ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన సన్‌ప్రీత్ సింగ్

**ప్రజాపక్షం/సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా ఎస్‌పిగా సన్‌ప్రీత్ సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు జిల్లా అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు, ఆర్మ్‌డ్ అదనపు ఎస్‌పి ఆర్ జనార్ధన్ రెడ్డి, డిఎస్‌పిలు రవి, శ్రీధర్ రెడ్డి, మట్టయ్య, శ్రీనివాస్‌తో పాటు జిల్లాలోని సిఐలు, ఎస్‌ఐలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రత పరిరక్షణ, పౌరుల రక్షణ కోసం కృషి చేస్తానని చెప్పారు. జిల్లాలో నేరాల తీరుతెన్నులు, సమస్యలపై ఎక్కువగా దృష్టి సారించి నివారణ



చర్యలు చేపడుతామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ స్నేహపూర్వక పోలిసింగ్ నిర్వహిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళలల, యువతుల రక్షణ, డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పోలీస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖద్వారం ఉన్నందున కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాత్రి వేళ్లలో ఆకతాయిలు రోడ్లపై తిరిగితే వారి ఆట కట్టించాలన్నారు.

## సారా పట్టివేత కేసు నమోదు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** జిల్లా ప్రోహి బిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.సైదులు ఆదేశాల మేరకు సోమవారం భువనగిరి ఎక్సైజ్ టీం, డిటిఎఫ్ భువనగిరి ఎక్సైజ్ టీం కలిసి భువనగిరి స్టేషన్ పరిధిలోని వివిధ తండాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించి(01) కేసు నమోదు చేశారు. భువనగిరి మండలంలోని పచ్చర్ల బోడు తండా, బిబినగర్ మండలంలోని చిన్నరావుల పల్లి గ్రామాలలో సోదాలు నిర్వహించి అక్రమంగా నాటు సారాయి తయారు చేస్తున్న జాట్రోతు భగవంతు పై ఏ1గా కేసు నమోదు చేశారు. అలాగే అతనికి బెల్లా న్ని, అట్టి నాటు సారాయి తయారీకి ముడి పదార్థాలను సరఫరా చేస్తున్న పబ్బతి సంతోష్ పై ఏ2 గా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ భువనగిరి పి.నరేందర్ తెలిపినారు. సోదాలలో సుమారుగా 10 లీటర్ల నాటుసారాయి, 216 కేజీల నల్ల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సోదాలలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాధా క్రిష్ణ, ఎస్సైలు కె.గణేష్, కె.శ్రీకాంత్, పి.వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యను పకడ్బందీగా అమలు చేయాలి



**ప్రజాపక్షం/కోదాడ :** అంగన్‌వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను పకడ్బందీగా అమలు చేయాలని సిడిపివో పారిజత అన్నారు. సోమవారం పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్‌వాడి టీచర్లు చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్‌పై మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణను ఆమె ప్రారంభించారు. శిక్షణలో పిల్లలకు ఆటపాటల విద్యా నైపుణ్యాలు పెంపొందించే అంశాలను అవగాహన పరుస్తామన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ సృజన,సెక్టార్ సూపర్‌వైజర్ మంగ,రజిని, పోషణ అభియాన్ టీం ఫరీద్, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ప్రజాపక్షం వార్తకు స్పందన...

# ఆగిన మట్టి తవ్వకాలు





### మైన్స్, రెవెన్యూ అధికారులపై కలెక్టర్ సీరియస్ అయిన్నట్లు సమాచారం..! విచారణ చేపట్టిన అధికారులు.. సంబంధించిన వారిపై కేసు నమోదు చేస్తాం: మైనింగ్ ఏడి రాఘవ రెడ్డి

**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి ప్రతినిధి:** బొమ్మలరామారం మండలం మర్యాల చెరువులో అనుమతుల్లేకుండా మట్టి తవ్వకాలు నిలిచిపోయాయి. నామ మాత్రం ఫీజుతో అనుమతులు..! అనే శీర్షికన 'ప్రజాపక్షం' పత్రికలో జూన్ 24న ప్రచురితమైన కథనానికి స్పందించిన మైనింగ్ మైన్స్ ఏడి రాఘవరెడ్డి, బొమ్మలరామారం మండలం మర్యాలలోని మట్టి తరలిస్తున్న ప్రాంతాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. ఎంత మేర మట్టిని తరలించారు? పర్మిషన్ తీసుకున్నదెంతా..! తవ్వింది ఎంతా..? అనే వివరాలను కొలతలు చేపట్టి వివరాలను రికార్డు చేశారు. పెద్దఎత్తున అనుమతులు లేకుండా మట్టి తరలిస్తుంటే ఏం చేస్తున్నారని సంబంధిత శాఖ అధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుంచి చెరువులో నుంచి మట్టి బయటకు పోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మట్టి ఎంత తరలించారనే వివరాలు సేకరించారు. సేకరించిన వివరాల ఆధారంగా సంబంధించిన వారిపై కేసు నమోదు చేయనున్నట్లు ఆయన పెర్కోన్నారు.

### మట్టి తరలింపుపై కలెక్టర్ సీరియస్..?

మర్యాల చెరువు మట్టిని తవ్వేందుకు కొద్ది మాత్రంలో పర్మి షన్ తీసుకున్న మట్టి మాఫియా పెద్దఎత్తున మట్టి తరలించడంపై జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే సీరియస్ అయినట్లు విశ్వసనీయ సమాచారం.

ఇంత జరుగుతున్నాఇరిగేషన్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఏం చేస్తున్నారని, తక్షణమే ఈ విషయమై నివేదిక ఇ వ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు సమాచారం.

## పామాయిల్ సాగుతో అధిక లాభాలు

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** ఆయిల్ ఫాంపంటలతో అధిక లాభాలు వస్తాయని ఉద్యానవన అధికారి శ్రవంతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సాగు చేస్తున్న ఆయిల్ ఫాం తోటను పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్ ఫాం కంపెనీ డిప్యూటి జనరల్ మేనేజర్ యాదగిరితో కలిసి క్షేత్ర సందర్శన చేశారు. ఆమె మాట్లాడుతూ ఇతర పంటలతో పోల్చితే ఆయిల్ ఫాం పంటకు తెగుళ్లు, చీడపిడల బాధ చాలా తక్కువగా ఉంటుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి రైతులకు 100 రాయితీ, బిసి, సన్న, చిన్నకారు రైతులకు 90శాతం, ఇతర కేటగిరి రైతులకు 80శాతం రాయితిని



ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ ఫాం కంపెనీ ప్రతినిధులు హరీష్, అశోక్, భద్రాచలం, రాంమూర్తి పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ చారిత్రాత్మకమైన నిర్ణయం



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీపై నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమైందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణలు అన్నారు. సోమవారం సిఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చూపించిందన్నారు. రైతుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కటకం వెంకటేశ్వర్లు, బొంకూరి నాగయ్య, సుమన్, జలందర్, నగేష్, మల్లేష్, బాలకృష్ణ, సూరయ్య, భాస్కర్, అచ్చయ్య, అశోక్ పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

### -దేవరుప్పుల ఐలయ్య



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో బడుగు బలహీనవర్గాలకు అండ ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలని ఓబీసీసెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పుల ఐలయ్య విజ్ఞప్తి చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా, యువతరం నాయకునిగా ఐలయ్యకు అవకాశం దక్కాలని ఆయన చెప్పారు. ఆలేరు ప్రాంత సమగ్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ సిఎం రేవంత్ రెడ్డి ఐలయ్యకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని, నియోజకవర్గ ప్రజలంతా ఐలన్నను మంత్రి హోదాలో చూడాలని వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారని అన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



**ప్రజాపక్షం/భువనగిరి:** మాజీ కౌన్సిలర్ జిల్లా గ్రంధాలయం డైరెక్టర్ పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ పోలిశెట్టి అనిల్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా అర్బన్ కాలనీ యూత్ నాయకులు అభిమానులు 1వ, 16వ వార్డ్‌లో ఉన్న ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో ఉన్న సుమారు 120 మంది స్కూల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలుకలు, పెన్స్, కంబాక్స్ పంపిణీ చేశారు. నాయకులు పోలిశెట్టి సతీష్ కుమార్, పత్తి రమేష్, వస్తుపుల అభినేయ, ఎండి గౌస్, సాయి, గణేష్, శ్రీను, చిచ్చా మల్లేష్, నగేష్ పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చిందింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మండలం చీమలకొండూరు గ్రామానికి చెందిన పల్లెర్ల మహేశ్ (23) గత కొంతకాలంగా కడుపు నొప్పి, కుటుంబ కలహాలతో బాధపడుతూనాడు. ఆ బాధను తట్టు కోలేక 23న సాయంత్రం అతని వ్యవసాయ భూమి వద్ద కల్లులో పురుగుల మందు కలుపుకొని తగాడు. అనంతరం అతని తండ్రికి ఫోన్ చేసి చెప్పగా, అతని తండ్రి, వారి గ్రామస్తులు 108లో భువ నగిరి ప్రభుత్వ హాస్పిటల్‌కి తీసుకొని వెళ్ళారు. డ్యూటి డాక్టర్ చికి త్స చేస్తుండగానే మరణించాడని తెలిపారు. అతని తండ్రి ఫిర్యాదు మేరకు భువనగిరి రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసుకొని దార్యప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహానికి ప్రభుత్వ హాస్పిటల్ నందు పోస్ట్ మార్టం నిర్వహించి, వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు భువనగిర్ రూరల్ ఎస్ఐ తెలిపారు.

## మెరుగైన సేవలు అందించాలి



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** ఖాతాదారులకు బ్యాంకు సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ అభినవ గుప్త అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నూతన భవనంలో కెనరా బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి ఖాతాదారులు సహకరించాలని కోరారు. అర్హులైన వారందరికి బ్యాంకు లోన్లు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు అనంత గుప్తా, శ్రావణ్, ఫనింధ్ర కుమార్, రవి, అశోక్, ఖాతాదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖల్లో ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటిని భర్తీ చేయాలని బీసీ సాంస్కృతిక సేనా రాష్ట్ర అధ్యక్షుడు ధూలలిపాళ ధనుంజయనాయుడు కోరారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఖాళీలు పెరిగిపోయాయని వెంటనే అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న పోస్టులను 25వేలకు పెంచాలని, రిక్రూట్‌మెంట్ కోటా కింద ఎన్నిక పోస్టులు వస్తాయో లెక్కించి భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రావాలని, బీసీ కుల గణన చేయకుండా సర్వే లేకుండానే ఓటర్ల జాబితా ఆధారంగా బీసీలను లెక్కించి బీసీ రిజర్వేషన్నులు ఖరారు చేస్తామంటూ స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ విడుదల సందర్భంగా బీసీ కులగణణ చేస్తామని కులగణన ఆధారంగా బీసీల వర్గీకరణ చేసి వాటి ఆధారంగా రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామి ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. బీసీ వర్గీకరణ, బీసీ కులగణన చట్ట సభల నుంచి స్థానిక సంస్థల రిజర్వేషన్లు కల్పించడం వరకు గత 77 సంవత్సరాలుగా పాలకులు బీసీలను మోసం చేస్తూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



# సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి









**ప్రజాపక్షం/ మునుగోడు :** మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజా వాణి కార్యక్రమం ఏర్పాటు చేశారని మునుగోడు మండల ప్రత్యేక అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజావాణికి వివిధ శాఖలకు సంబంధించిన మొత్తం 22 ఫిర్యాదులు అందాయని తెలిపారు. తాసిల్దార్ ఎం నరేందర్, ఎండిఓ పూజ,మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చే కార్యక్రమం ప్రజావాణి : ఎమ్మెల్యే

**మిర్యాలగూడ:** ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చేందుకు గాను ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజావా ణి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. జిల్లా కేంద్రాలకు వెళ్లి ప్రజలు అధికారులకు దరఖాస్తు చేసుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నందున ప్రభుత్వం ఆయా మండల కేంద్రాల్లోనే ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ప్రజలందరు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

### సమస్యలకు సత్వరమే పరిష్కారం : జేసీ శ్రీనివాస్

**మిర్యాలగూడ:** ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని జేసీ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు అందిస్తున్న దరఖాస్తులను అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలను మౌఖికంగా సూచించడంతోపాటు లిఖితపూర్వకంగా దరఖాస్తుదారునికి సమాధానం అందించాలన్నారు. వివిధశాఖల ద్వారా వచ్చిన సమ్స్యలను ఆయాశాఖల అధికారులకుతెలియచేసివెంటనే సమస్యను పరిష్కరించాలన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను మాత్రమే జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ప్రజావాణి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే అట్టి అధికారులపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో శేషగిరిశర్మ, తహసీల్దార్ హరిబాబు, పీఆర్ ఏఈ ఆది నారాయణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులు నాలుగే

**ప్రజాపక్షం/మర్రిగూడః** మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి దరఖాస్తులను మొదటిసారిగా స్వీకరించారు. దరఖాస్తులు నాలుగు మాత్రమే వచ్చినవి. ఇందులో రెండు రెవెన్యూ, ఒకటి విద్యుత్తు, ఒకటి కోదాబాక్షిపల్లి గ్రామాలకు చెందినవిగా ఉన్నావని ఎంపీడీవో సి. మున్నయ్య తెలిపారు. కార్యక్రమానికి తాసిల్దార్ బక్క శ్రీనివాసులు, సూపర్డెంట్ ఎస్.కె యాకూబ్, పంచాయతీ అధికారి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారి విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయండి

*** ప్రజావాణిలో బిజెపి వినతి**



**ప్రజాపక్షం/చండూరు :** గత సంవత్సర కాలం నుండి మొదలు పెట్టిన చండూరు మున్సిపల్ పట్ట ణంలోని ప్రధాన రహదారి రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరుతూ సోమ వారం చండూరులో నిర్వహించిన ప్రజావాణి లో చండూరు పట్టణ బిజెపి నాయకులు అధికారులకు వినతి పత్రం అందజేశారు. చండూరు పట్టణంలో ప్రధాన రోడ్డు ఇరువైపుల నిర్మాణం చేపట్టిన అండర్ డ్రైనేజీ పనులు, డబుల్ రోడ్డ విస్తరణతో పాటు మున్సిపాలిటీలో ఉన్న ప్రధాన సమస్యలను త్వరగా పూర్తి చేయాలని వినతి పత్రంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్, కోమటి వీరేశం, బోడ ఆంజనేయులు, భూతరాజు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలకు పరిష్కారమార్గం



**ప్రజాపక్షం/చండూరు :** ప్రజావాణి ద్వార వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి సమస్యలను పరిష్కరిస్తామని ప్రజావాణి నోడల్ అఫీసర్ ఎంపిడిఓ అనురాధ ,తహసీల్ధార్ దశరథ తెలిపారు. సోమవారం చండూరులోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. భూ సమస్యలు, రేషన్ కార్డు, పెన్షన్‌లు పై ఎక్కువగా ఫిర్యాదులు వ్చచాయని అధికారులు తెలిపారు. ప్రజావాణిలో దరఖాస్తుల ద్వార వచ్చిన సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ కమీషనర్ మణికరణ్, పిహెచ్‌సి డాక్టర్ మాసరాజు,వివిధ డిపార్మెంట్‌ల మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రుణమాఫీ నిర్ణయం పట్ల హర్షం



**ప్రజాపక్షం /మునుగోడు :** రాష్ట్రవ్యాప్తంగా రైతులకు 2 లక్షల రుణ మాఫీని అమలు చేసేందుకు ప్రభుత్వ నిర్ణయం పట్ల సోమవారం మండ లంలోని సింగారం గ్రామంలో కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. చౌరస్తాలో సిపిఐ నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దేప జాన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి, మాజీ సర్పంచులు సోమగాని సంతోష్, పొగుల జానకి ప్రకాష్, జిల్లా లక్ష్మమ్మ వెంకటేశం, మాజీ ఉప సర్పంచులుజంగం రాములు, వెంకట్ రెడ్డి, తదితరులుపాల్గొన్నారు.

### మహిళలు ఆర్థికంగా స్వాలంభన సాధించాలి



**ప్రజాపక్షం/ కొండమల్లేపల్లి :** మహిళలు ఆర్థిక స్వలంభన సాధించాలని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ విష్ణుప్రియ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక శ్రీ శక్తి భవనంలో విడ్స్ స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు ఏర్పాటుచేసిన ఆర్థిక అక్షరాస్యత అనే అంశంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ ఖాతా దారులకు ముఖ్యంగా మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు అందిస్తున్న వివిధ రకాల సేవల గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సిసి కోమండ్ల సత్తయ్య, జవహర్‌లాల్, విడ్స్ సంస్థ జిల్లా సమన్వయకర్త అంకులమ్మ, వివిధ మహిళా సంఘాల అధ్యక్షురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## మద్యంశాఖకు మంత్రి ఉండు..విద్యాశాఖకు మంత్రి లేడు

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** తెలంగాణ రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నారు కానీ విద్యాశాఖకు మంత్రి లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యన్నికి నిదర్శనమని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చెర్కుపల్లి శాంతి కుమార్ అన్నారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీవ్రంగా విమర్శించింది కానీ ఆరు నెలలు గడిచినా విద్య శాఖకు మంత్రి లేకపోవడం దురదృష్టకరమన్నారు.పదేండ్లుగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల విద్య పూర్తిగా ధ్వంసమైందని 6000వేలు పైగా పాఠశాలలు మూతపడ్డయని స్వయంగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి నాడు ప్రతి పక్షంగా విమర్శించినప్పటికి అధికారంలోకి వచ్చినక వాటి పై ఏనాడూ దృష్టి పెట్టలేదన్నారు. ఇప్పటి వరకు విద్య శాఖకు మంత్రిని కూడా నియమించకపోవడం అనేది విద్య వ్యవస్థ పట్ల ఉన్న డొల్లతనం స్పష్టం చేస్తుందన్నారు. విద్య శాఖ మంత్రి లేక ప్రైవేటు, కార్పొరేట్ విద్య సంస్థల శక్తులు ఇష్టానుసారంగా విద్యార్థుల నుంచి ఆర్థిక దోపిడీ చేస్తున్నారని ఇది ఇలాగే కొనసాగితే పేద, బలహీన వర్గాలు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని ఇప్పటికైనా విద్య శాఖకు మంత్రి నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### ఎస్పిని సన్మానించిన జగిని వెంకన్న

**ప్రజాపక్షం/నల్లగొండ:** నల్లగొండ జిల్లా ఎస్పిగా శరత్ చంద్ర పవార్ బాధ్యతలు స్వీకరించారు. జగిని టెక్స్ టైల్స్ అధినేత జగిని వెంకన్న మర్యాద పూర్వకంగా కలిసి బొకే, చేనేత శాలువా తో సత్కరించారు. గత 65 సంవత్సరాలనుండి వస్త్ర వ్యాపారం చేస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్న జగిని సేవల గురించి ప్రతీ సంవత్సరం ఎస్పి ఆఫీస్ గేట్ దగ్గర (హెడ్ క్వార్టర్ )చలివేంద్రం, పట్టణంలో చలివేంద్రంలు ఏర్పాటు,రోడ్ బారికేడ్స్,సిట్టింగ్ బెంచెస్, వినాయక మట్టి విగ్రహాల పంపిణి మరియు ప్రజా సేవా కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే జగిని దంత శాల ద్వారా కూడా బీదవారికి ఉచిత ట్రీట్మెంట్, సేవలు అందిస్తున్నామని డాక్టర్ జగిని ఆదిత్య తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి శరత్ చంద్ర పవార్ జగిని వెంకన్నను అభినందించారు.

## కెవిపిఎస్ కరపత్రం అవిష్కరణ



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి :** నల్లగొండలో ఈనెల 26,27 తేదీల్లో జరిగే కెవిపిఎస్ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెరిక విజయ్ కుమార్ కోరారు.ఈ మేరకు సోమవారం మండలంలోని అంగడిపేట గ్రామంలో శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలనుఆయన ఆవిష్కరించారు.దొడ్డి కొమరయ్య భవనం వద్దగల ఎంవిఎన్ ట్రస్ట్ భవనంలో నిర్వహించే కార్యక్రమనికి దళిత విద్యార్థులు సకాలంలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. నెల్సన్,గండు సైదులు, వెంకటయ్య,లక్ష్మయ్య, కళ్యాణి, అనిత,అభిలాష,ఎర్ర అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ పి ఆర్ విద్యా సంస్థని సీజ్ చేయాలి

**ప్రజాపంక్ష/నల్లగొండటౌన్:** నల్లగొండ జిల్లా కేంద్రంలో దేవరకొండ రోడ్ లో అనుమతులు లేని ఎస్ పిఆర్ విద్యాసంస్థని సీజ్ చేయాలని బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించారు. బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయిత గోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా జిల్లా కేంద్రంలో దేవరకొండ రోడ్ లో ఎస్పిఆర్ విద్యాసంస్థ అనే పేరు మీద స్కూల్ రన్ చేయడం జరుగుతుందన్నారు. దీన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, విద్యాశాఖ కార్యాలయ సిబ్బందిని పంపించి తాళం వేయడం జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించాలని




ఎలాంటి ప్రభుత్వాలు అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులను జాయిన్ చేపియోవద్దని కోరుతున్నామన్నారు. ఎందుకంటే భవిష్యత్తు ఉన్నటువంటి విద్యార్థులు ఇబ్బందులు పడతారని చెప్పి తెలియజేస్తున్నామని అదేవిధంగా జిల్లా కలెక్టర్ ప్రైవేట్ విద్యాసంస్థల పై దృష్టి పెట్టి సమగ్ర విచారణ జరిపించి నిబంధన ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ పాఠశాలల పైన ఇంటి యజమానుల పైన చటపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కాలింగ్ నరేష్ గౌడ్, కోంపల్లి రామన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి పూజలు



**ప్రజాపక్షం/నల్లగొండటౌన్:** పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు లోని మర్రిగూడ వద్ద గల శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ కనకదుర్గమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సుప్రభాతం, వేద పాయనం, గణపతి పూజ, అంకురార్పణ, అఖండ దీపారాధనను దేవాలయ ప్రతివాణాచార్యులు పర్వతం రామ కృష్ణ చార్యుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రతిష్టాపనమహోమం, ఉత్సవ విగ్రహ పాలకి సేవ, గణపతి పూజ, హోమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ కనకదుర్గమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జెర్రిపోతుల సైదులు గౌడ్, సభ్యులు జెర్రిపోతుల శ్రీ దుర్గా, జెర్రిపోతుల కార్తీక్ గౌడ్, ఋత్వికులు అకవరం ఉదయ్ కుమార్, అర్చకులు తిరందాసు శ్రవణ్, సురికి మారయ్య, కలగొని శ్రీను, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి



**ప్రజాపక్షం /నల్లగొండటౌన్ :** విద్యా హక్కు చట్టాం ప్రకారం ప్రతి ప్రైవేటు పాఠశాలల్లో ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లను అమలు చేసే విధంగా తక్షణమే ప్రభుత్వం జీవో జారీ చేయాలని ఎంఆర్ పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముది గొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.ఈ విద్యా సంవత్సరం నుంచే విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్య లక్ష్మి కు మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రతి సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించి బోధన బోధనేతర సిబ్బంది ని పూర్తి స్థాయిలో నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టల సందీప్ నారపాక అంజి మాదిగ , బచ్చలికూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారులకు జరిమానాలు

**ప్రజాపక్షం/ హాలియా :** హాలియా మున్సిపాలిటీ లోని అంగడి బజార్లో రహదారుల ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్న వారిపై మున్సిపల్ అధికారులు కొరడా ఝుళిపించారు. సోమవారం హాలియా మున్సిపాలిటీలోని అంగడి బజార్లో చిరు వ్యాపారం చేస్తున్న కొందరు వ్యాపారులు రహదారిని ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇటువంటి వారిపై హాలియా మున్సిపల్ కమిషనర్ మున్వర్అలీ ఆధ్వర్యంలో రహదారి ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్న వ్యాపారులకు జరిమానాలు విధించారు. వారితోపాటు హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.




## అధిక ఫీజులు నియంత్రించాలి : సిపిఎం, ఎస్ఎఫ్ఐ

**ప్రజాపక్షం/దేవరకొండ :** భారత కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్ట్, భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి మండల స్థాయి ప్రజావాణి నిర్వహిస్తున్నటువంటి అధికారులకు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రించాలని అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం, ఎస్ఎఫ్ఐ కార్యదర్శులు నల్ల వెంకటయ్య, బుడిగ వెంకటేష్లు మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా ఫీజులుపెంచుతున్నారని, మండలంలోని ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలలో కూడా ఫీజుల పట్టిక పెట్టకుండా, పాఠ్యపుస్తకాల పేరుతో వేలాది రూపాయలు ముక్కుపిండి వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు కల్పించకుండా పాఠశాలు విద్యా హక్కు చట్టం నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్నారని , ఫిట్నెస్‌లేని బస్సులను వాడుతూ విద్యార్థులను కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తక్షణమే అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను తనికీ చేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలుతీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## గుడిపల్లిలో ప్రభుత్వ ఆఫీసులు ఏర్పాటు చేయాలని వినతి



**ప్రజాపక్షం/పెద్ద అడిశర్లపల్లి:** గుడిపల్లి మండల కేంద్రంలో పూర్తి స్థాయిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయా లని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అధికా రులకు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో వైస్ ఎంపిపి అర్వపల్లి నర్సింహా,గుడిపల్లి పలుగుచెరువు చైర్మన్ సూరబోయిన శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గుడిపల్లి గ్రామశాఖ ప్రధానకార్యదర్శులు భూతం పెద్ద సైదులు,ఎస్విటి భూతం సైదులు పాల్గొన్నారు.

## పిఏపల్లి ప్రజావాణి కార్యక్రమానికి 67 అర్జీలు

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి :** పిఏపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాని కార్యక్రమానికి 67 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. రెవెన్యూ కు సంబంధించి 40 దరఖాస్తులు,ఉపాధి హామీ , పింఛన్లు తదితర వాటిపై 23 దరఖాస్తులు వచ్చాయి. నూతనంగా ఏర్పడిన గుడిపల్లి మండల కేందర్రంలో పూర్తి స్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తుల నుండి ఒక వినతి పత్రం రాగా విద్యుత్ పైన ఒకటి సామాన్య సమస్య పై మరొకటి వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏపల్లి ,గుడిపల్లి మండలాల ప్రత్యేక అధికారులు వెంకటేశ్వర్లు,మల్లేశ్వరరావు తహసిల్దార్లు శ్రీనివాస రావు,నరసింహారావు ఎంపిడిఓ చంద్రమౌళి గుడిపల్లి ఎస్ఐ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## వెల్లువలా ప్రజావాణి దరఖాస్తులు

**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల అధికారుల సమక్షంలో నిర్వహించిన ప్రజావాణి దరఖాస్తులు ఉదయం 10.30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 2 గంటల వరకు స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తు ప్రక్రియను ఆర్డీవో శ్రీరాములు పర్యవేక్షించారు.స్వీకరించిన దరఖాస్తులలో రెవెన్యూ శాఖ 18, మండల పరిషత్ 57, విద్యుత్ శాఖ 1, విద్యాశాఖ 1, వ్యవసాయ శాఖ 1 రాగా మొత్తం 72 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఇందిరా, తహశీల్దార్ సంతోష్‌కిరణ్, ఎంపిడివో సుదర్శన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్లాబ్ పెచ్చులూడిన ఆర్‌డబ్ల్యుఎస్ భవనం

### * అధికారులు ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రమాదం

**ప్రజాపక్షం/మునుగోడు**
మునుగోడు మండల కేంద్రంలోని సోమవారం ఆర్ డబ్ల్యుఎస్ సబ్ డివిజన్ కార్యాలయ భవనం పురాతనమైనది కావడంతో గత రెండు మూడు రోజులుగా కురిసిన వర్షాలకు తడిచి ఒక్క సారిగా పైనుంచి శబ్దం వచ్చి స్లాబ్ పెచ్చులు ఊడి కింద పడ్డాయి. ఆ సమయంలో అధికారులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

## మదర్ డైరీ పాల సంఘం చైర్మన్‌గా మైసయ్య



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామ మదర్ డైరీ పాల సంఘం చైర్మన్‌గా బిఆర్ఎస్ అభ్యర్థి యమగాని మైసయ్య ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. సోమ వారం నిర్వహించిన ఈ ఎన్ని కల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నుండి ఎటువంటి పోటీలేకపో వడం గమనార్హం సంఘం నూతన డైరెక్టర్లుగా మిరియాల మంజుల, యామగాని పెద్ద యాదయ్యలను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ మాట్లాడుతూ గ్రామంలోని పాల సంఘం అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ గడ్డమీద పాండరి నూతనంగా ఎన్నికైన వారికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తోటకూరి బిక్షం, మహోదయ్, నగేష్, కుమార్, మల్లయ్య, యాదయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి : సిపిఐ




**ప్రజాపక్షం/చందంపేట:** రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఉప్పు నూతల వెంకటయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈసందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా రైతులకు చేస్తామన్న రెండు లక్షల రుణమాఫీని ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రతి రైతులకు అందించాలని ఇప్పటికే సిఎం రేవంత్‌రెడ్డి ఇటీవల జరిపిన సమావేశంలో ఆగస్టు 15 లోపు ప్రతి ఒక్క రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పడంతో రైతులు ఆనందంలో మునిగిపోయారని ఆయన అన్నారు. రుణమాఫీ విషయంలో ఎటువంటి కట్‌ఆఫ్ తేదిలు లేకుండా చూడాలని, గత ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందుల ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అయిన రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా ఎటువంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.